TGTEL/26/A2635

వాస్తవాలు పలుకు

# DD9 వార్త

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 40 | 22-06-2026 సోమవారం | పేజీలు: 08 | వెల: 3/-

## గంజాయి అక్రమ రవాణాపై కామారెడ్డి పోలీసుల ఉక్కుపాదం



02






## బీజేపీ కుట్రతోనే నామినేషన్ తిరస్కరణ

**ఎన్నికల అధికారులతో కమలం పార్టీ కుమ్మక్కు..**
**కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి సంచలన వ్యాఖ్యలు**
**తెలంగాణ సీటు తీసుకోనని స్పష్టం చేసిన నటరాజన్**
**బీజేపీ కావాలనే అబద్ధాలు సృష్టించిందని వెల్లడి**
**శ్రీలతకు అండగా ఉంటానని హామీ**
**బీజేపీ, ఈసీ కుమ్మక్కయ్యాయని ఆరోపణలు..**
**ఒకే దేశం ఒకే ఎన్నిక కోసమే చేస్తున్నారని విమర్శ**
**న్యాయవ్యవస్థపై నమ్మకముందని వెల్లడి**
**కాంగ్రెస్ నేతలు, హైకమాండ్ అండగా ఉందన్న మీనాక్షి**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తన రాజ్యసభ నామినేషన్ తిరస్కరణకు గురికావడం వెనుక భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆడిన పెద్ద రాజకీయ డ్రామా మరియు కుట్ర దాగి ఉందని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం నాడిక్కడ నాంపల్లిలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం 'గాంధీ భవన్' లో ఏర్పాటు చేసిన అత్యవసర విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాజ్యసభ స్థానం కోసం తన కోసం తెలంగాణలో ఎవరూ ఎలాంటి రాజీనామాలు చేయాల్సిన అవసరం లేదని ఆమె ఈ సందర్భంగా తెగేసి చెప్పారు. తాను మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి మిగతా 2లో..

# ది శ్రీరామ్ అకాడమీ అరాచకం



దిశ్రీ రామ అకాడమీ ఇంటర్నేషనల్ స్కూల్ కార్పొరేట్ విద్యాసంస్థ నార్సింగ్ సర్కిల్ 45 పరిధిలోని గౌలిదొడ్డి కేంద్రంగా అరాచకానికి తెరలేపింది.111జివో లో అక్రమ నిర్మాణాలు జరుపుతూ హైడ్రా,ఇరిగేషన్,టౌన్ ప్లానింగ్ అధికారులకు సవాలు విసురుతుంది.చంద్రకుంట చెరువును చెరబట్టి నాలా పైనే నిర్మాణాలు సాగిస్తూ అక్రమాలకు తెగబడుతున్నారు.జీరో అనుమతులతో డబుల్ సెల్లార్లు ఏడంతస్తులు నిర్మాణాలు జరుపుతున్న అడిగేవారే లేకపోవడం గమనార్హం.అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపి ఎన్నో చెరువులు నాలాలు కాపాడి ప్రభుత్వానికి అప్పగించి ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడేందుకు కంకణం కట్టుకున్న సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన పైనే స్థానికులు ఆశలు పెట్టుకున్నారు రియల్టర్ కబంధ హస్తాల్లో నుండి చెరువును బయటకు తీసుకురావాలని స్థానికులు ముక్త కంఠంతో కోరుతున్నారు

**111జిఒను తుంగలో తొక్కి నిర్మాణాలు**
**చంద్రకుంట చెరువును చెరబట్టిన అక్రమార్కులు**
**గౌలిదొడ్డి కేంద్రంగా సాగుతున్న అక్రమ కట్టడాలు**
**అన్యాక్రాంతమవుతున్న వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు**
**పట్టించుకోని హైడ్రా**
**జంట జలాశయాలకు రక్షణేది,**
**పత్తా లేని ఇరిగేషన్ అధికారులు**
**సిఎంసీ కమిషనర్ సృజన పైనే ఆశలన్నీ**
**అక్రమార్కుల అంతుచుస్తారా?**
**అందరిలానే సర్దుకుపోతారో?**
**వేచిచూడాల్సిందే....**



08

## మారుతున్న వాతావరణం

**ద్రోణి ప్రభావంతో మూడు రోజుల పాటు వానలు**
**10 జిల్లాలకు వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్'**
**ఒకవైపు వానలు.. మరోవైపు ముంచెత్తుతున్న వడగాల్పులు**
**28 జిల్లాల్లో 43 డిగ్రీలు దాటిన పగటి ఉష్ణోగ్రతలు**
**బయ్యారంలో అత్యధిక వేడి..**
**చంద్రుగొండలో భారీ వర్షపాతం**
**హైదరాబాద్‌లో అకస్మాత్తుగా మారిన వాతావరణం**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలుగు రాష్ట్రాల్లో వాతావరణం వేగంగా మారుతోంది. ఒకవైపు ఎండల తీవ్రత కొనసాగుతున్నప్పటికీ, మరోవైపు పలు ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. నైరుతి రుతుపవనాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించినప్పటికీ, మిగతా 2లో..

## బొగ్గు మాయం కాలేదు.. ఆరోపణలు నిరాధారం

**రూ.1,600 కోట్ల బొగ్గు కుంభకోణం ఆరోపణలను ఖండించిన సింగరేణి**
**బొగ్గు ఉత్పత్తి, రవాణాలో పూర్తి పారదర్శకత ఉందని స్పష్టం**
**40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందన్న వార్తల్లో నిజం లేదని ప్రకటన**
**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖతో తెరపైకి వచ్చిన బొగ్గు గల్లంతు ఆరోపణలు**
**అత్యాధునిక టెక్నాలజీతో నిరంతరం పర్యవేక్షణ జరుగుతోందని వివరణ**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
సింగరేణిలో రూ.1,600 కోట్ల విలువైన భారీ బొగ్గు కుంభకోణం జరిగిందంటూ వస్తున్న ఆరోపణలను సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సీసీఎల్) తీవ్రంగా మిగతా 2లో..

## సైబర్ బాధితులకు ఊరట

**రూ.45.21 కోట్ల నగదు వాపస్..**
**అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు**
**వేగంగా స్పందించి 6,303 బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్**
**హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో రూ.4.04 కోట్ల రిఫండ్**
**సైబరాబాద్, రాచకొండ పరిధిలోనూ భారీగా రికవరీలు**
**పోర్టల్ ద్వారా రూ.445 కోట్ల నిధుల నిలుపుదల**
**మోసపోతే వెంటనే '1930' హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
ఆన్‌లైన్ కేటుగాళ్ల బారిన పడి విలవిలలాడుతున్న బాధితులకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పెద్ద ఊరటనిచ్చింది. రాష్ట్రంలో సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులకు ఇప్పటి వరకు రూ.45.21 కోట్ల రూపాయలను విజయవంతంగా రిఫండ్ చేసినట్లు బ్యూరో ఆదివారం ఒక ప్రక్రియలో వెల్లడించింది. ఈ ఏడాది జూన్ 20వ తేదీ వరకు బాధితుల నుంచి వచ్చిన ఫిర్యాదులు, మిగతా 2లో..




## యోగాతోనే ప్రపంచ శాంతి

**అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాని మోదీ**
**కోల్‌కతా రెడ్ రోడ్‌లో వేలాది మందితో కలిసి ఆసనాలు..**
**హాజరైన సీఎం సువేందు, గవర్నర్ ఆర్ఎన్ రవి**
**వృద్ధాప్యంలోనూ ఫిట్‌నెస్ సాధించడమే ఈ ఏడాది థీమ్**
**జీవనశైలి వ్యాధులు, మానసిక ఒత్తిడికి యోగాతోనే చెక్**
**నిత్య విద్యార్థిగా మార్చే యోగా.. అన్ని వయసుల వారికీ అవసరం**
**కోల్‌కతా వేదికపై ప్రముఖుల సమక్షంలో వేడుకలు**
**ప్రపంచవ్యాప్తంగా 2,500 ప్రాంతాలలో యోగా వేడుకల హోరు**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
యోగా అనేది కేవలం కొన్ని ప్రత్యేక రోజుల్లో చేసే వ్యాయామం కాదని, దానిని ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో ఒక ముఖ్యమైన భాగంగా మార్చుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. 12వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలోని చారిత్రాత్మక రెడ్ రోడ్ వేదికగా జరిగిన ఘనమైన వేడుకల్లో ప్రధాని ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశవిదేశాల నుండి తరలివచ్చిన వేలాది మంది యోగా సాధకులు, విద్యార్థులతో కలిసి ప్రధాని మోదీ స్వయంగా ఉత్సాహంగా యోగాసనాలు వేశారు. యోగా అనేది కేవలం శారీరక ఆరోగ్యానికే పరిమితం కాదని, ప్రపంచ దేశాల మధ్య శాంతిని, సామరస్యాన్ని పెంపొందించే అద్భుతమైన మార్గమని ప్రధాని ఈ సందర్భంగా అభివర్ణించారు.
ఏడాది మొత్తంలో పగటి సమయం అత్యధికంగా ఉండే సుదీర్ఘమైన రోజు జూన్ 21 అని, అందుకే ఈ రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు మిగతా 2లో..

## రాహుల్ అపాయింట్‌మెంట్ ఇప్పించండి

**సీఎం రేవంత్‌కు తెలంగాణ బీజేపీ చీఫ్ లేఖ**
**ఆరు గ్యారంటీలపై రాహుల్‌ను ప్రశ్నిస్తామని వెల్లడి**
**మహిళల రూ.2500 సాయం, ఇందిరమ్మ ఇళ్లు ఏమైందని ప్రశ్నలు**
**రైతు భరోసా, వ్యవసాయ కూలీల నిధులపై నిలదీత**
**ఆసరా పింఛన్ల పెంపు కోసం వృద్ధులు, దివ్యాంగుల నిరీక్షణ**
**ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థుల ఇబ్బందులు**
**జాబ్ క్యాలెండర్ అమలు లేదు.. కాలేజీ అమ్మాయిలకు స్కూటర్లు లేవు**
**సిఎం చొరవ తీసుకుని అపాయింట్‌మెంట్ ఇప్పించాలన్న రామచందర్ రావు**

**హైదరాబాద్, (డిడి9 వార్త):**
మెట్రో రైల్ ప్రాజెక్టు నిధుల కోసం ఢిల్లీ వెళ్తూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సహకారం కోరిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు మిగతా 2లో..

